94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless

| తేదీ | వారం | సహార్ (ఉదయం) | ఇఫ్తార్ (సాయంత్రం) |
|---|---|---|---|
| 11 | సోమ | 04 : 06 | 06 : 39 |
| 12 | మంగళ | 04 :06 | 06 : 40 |
| 13 | బుధ | 04 : 06 | 06 : 41 |
| 14 | గురు | 04 : 06 | 06 : 42 |
| 15 | శుక్ర | 04 :06 | 06 : 43 |

ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ సంప్రదించండి
FB:amaravathiwelfarecouncil
76809 94755, 88861 11881,

అమరావతి సంపుటి : 3 సంచిక 38, పేజీలు 4 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 11 - ఆదివారం 17 జూన్, 2018


పార్య పుస్తకాలు అందేనా... వివరాలు2లో...


సౌదీ మహిళలకు స్వేచ్ఛా వాయువులు వివరాలు3లో...


చల్లని కాశ్మీర్‌లో .. చల్లారని విద్వేషాలు... వివరాలు4లో...


రక్త దానం ప్రాణ దానం వివరాలు4లో...

# తొలకరి వర్షాలతో రైతుల్లో ఉత్సాహం



- కృష్ణాడెల్టాకు నీటి విడుదలపై అధికారుల కసరత్తు
- 12న పట్టిసీమ నీరు
- 15న కృష్ణానదికి చేరనున్న జలాలు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రానికి రుతుపవనాలు చేరుకొని తొలకరి జల్లులూ కురుస్తుండడంతో రైతన్నలు ఖరీఫ్ సాగుకు సమాయత్తమవుతున్నారు. అరకదున్ని వరి సాగుకు రైతాంగం సిద్ధమౌతోంది. మూడు రోజులుగా కృష్ణాడెల్టాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాలు రైతులలో ఆనందాన్ని నింపాయి. కృష్ణాడెల్టాలోని కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లోని మొత్తం 14 లక్షల ఎకరాలలో వరి సాగుచేస్తున్నారు. ఒక వారం రోజుల తరువాత గోదావరి నది నుంచి నీటిని విడుదల చేయాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నది. జూన్ 15వ తేదీ నుంచి ఖరీఫ్ సీజను ప్రారంభమవుతుంది. ఖరీఫ్ సీజన్‌ను ప్రారంభించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లను చేస్తోంది. గోదావరి నుంచి జూన్ 12న నీటిని విడుదల చేసేందుకు జలవనరుల విభాగం సిద్ధమౌతోంది. కాల్వలకు నీటిని విడుదల చేసేందుకు సిద్ధం కావాల్సిందిగా అధికారులను జిల్లా పాలనాయంత్రాంగం ఆదేశించింది. గోదావరి నుంచి 12వ తేదీన నీటిని విడుదల చేస్తే 15వ తేదీకి అవి కృష్ణానదికి చేరుతాయని అధికారులు తెలిపారు. గోదావరి నుంచి కృష్ణా నదికి నీరు చేరుకున్న వెనువెంటనే ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణాడెల్టాలోని కాల్వలకు విడుదల చేస్తారని అధికారులు తెలిపారు. జూన్ 1వ తేదీనే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం భావించినప్పటికీ, ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో సరిపడినంత నీరు లేకపోవడంతో నీటి విడుదల తేదీ వాయిదాపడింది.

ఇటీవల వర్షాలు కురరియడంతో ప్రభుత్వం నీటిని విడుదల చేయాలన్న నిర్ణయాన్ని తీసుకున్నది. పులిచింతల ప్రాజెక్టులో కేవలం 2టీఎంసీల అడుగులు మాత్రమే నీటి నిల్వవుండడంతో గోదావరి, పులిచింతల నుంచి నీటిని నేరుగా విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం కృష్ణాడెల్టాలో సాగుకు దాదాపు పది టీఎంసీల అడుగుల నీరు అవసరమవుతుంది. విత్తనాల సాగు కోసం రానున్న నెల రోజులు నీటి వనరుల విభాగం నీటిని విడుదల చేస్తుందని ఇంజినీరింగ్ విభాగం అధికారులు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలు విత్తనాల సాగుకు సరిపోతాయని చెప్పారు. తూర్పు కృష్ణాలో రైతాంగం ఇప్పటికే విత్తనాల సాగుకు ప్రారంభించిందని తెలిపారు. తగినంత వర్షాలు కురిసేవిధంగా వాతావరణ పరిస్థితులు ఉన్నాయని, డెల్టా అవసరాలకు సరిపడా నీటిని విడుదల చేయగలుగుతామని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## 16న నీతి ఆయోగ్ సమావేశంలో
# ప్రధానితో చంద్రబాబు భేటీ


(ఫైల్ ఫోటో)

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 16న జరగనున్న నీతి ఆయోగ్ సాధారణ మండలి సమావేశంలో : ప్రధాని మోడీతో కలవనున్నారు. కేంద్రం నుంచి వైదొలిగి.. ఎన్డీఏ నుంచి బయటకు వచ్చేసిన తర్వాత వీరిద్దరూ కలిసి ఏ కార్యక్రమంలోనూ పాల్గొనలేదు. ఈ సమావేశంలో ప్రధానిని ఆంధ్రప్రదేశ్‌కు నిధుల మంజూరు, ప్రత్యేక హోదాలపై చంద్రబాబు మరోమారు చర్చించే అవకాశం ఉంది. దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ మండలిలో సభ్యులుగా ఉంటారు. ప్రధాని ఆధ్వర్యంలో జరిగే ఈ భేటీలో పాలుపంచుకోవాలని చంద్రబాబు కూడా నిర్ణయించారు. కేంద్ర-రాష్ట్రాల మధ్య పన్నుల ఆదాయం పంపిణీ, రాష్ట్రాలకు గ్రాంట్ల విషయంలో నీతి ఆయోగ్‌కు కేంద్రం ఇచ్చిన టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్(టీవోఆర్)పై పలు రాష్ట్రాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. మన రాష్ట్రంతో పాటు కేరళ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, కర్ణాటక, పాండిచ్చేరి తదితర రాష్ట్రాలు గళమెత్తాయి. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోందని ఆంధ్రప్రదేశ్ విమర్శిస్తోంది. నీతి ఆయోగ్ అనేది కేంద్రం-రాష్ట్రాల మధ్య పన్నుల విభజనకు సంబంధించిందే తప్ప.. అదేమీ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించింది కాదు. దానికి విరుద్ధంగా ఫలానా నిబంధనల ప్రకారమే రాష్ట్రాలకు నిధుల పంపిణీ ఉండాలంటూ మోడీ ప్రభుత్వం నీతిఆయోగ్‌కు టీవోఆర్ ఇచ్చింది. నీతి ఆయోగ్ చేయాల్సిన పనిని కేంద్రం చేయడం ఏమిటని కేరళలో జరిగిన కొన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం మండిపడింది. ఆ ఆర్థికమంత్రుల రెండో సమావేశం అమరావతిలో నిర్వహించారు. ఇప్పుడీ రాష్ట్రాల ముఖ్యమంత్రులంతా నీతిఆయోగ్ సమావేశంలో పాల్గొననున్నారు. అక్కడే ప్రధానిని కేంద్రం వైఖరిపై ప్రశ్నించే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిధుల పంపిణీకి 1971 జనాభా లెక్కలను కాకుండా 2011 లెక్కలను పరిగణలోకి తీసుకోవాలని కేంద్రం చెప్పడం జనాభా నియంత్రణ కోసం బాగా కృషిచేసిన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగించనుంది.

### రంజాన్ రోజు సమావేశమా?

మరోవైపు 16 న రంజాన్ పండుగ.. ఆ రోజు సమావేశం పెట్టడమేంటని పశ్చిమబంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్రంపై నిరసన వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని 17వ తేదీకి గానీ, మరో తేదీకి గానీ వాయిదా వేయాలని అడుగుతున్నట్లు సమాచారం. రంజాన్ రోజే పెడితే హాజరుకాబోనని ఆమె చెబుతున్నారు.

# ఆ డాక్టర్ సేవలు అజరామరం

## 12 మంది నిపావైరస్ మృతులకు అంత్యక్రియలు



**కోజికోడ్ (కేరళ) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమయానికి డాక్టర్లు అందుబాటులో ఉండరు. ఉన్నా వారు ప్రదర్శించే నిర్లక్ష్యం అంతాఇంతాకాదు. అలాంటి పరిస్థితుల్లో కేరళలోని నిపా వైరస్ రోగులకు నిరుపమాన సేవలు అందించడమే కాకుండా 12 మంది అంత్యక్రియలను నిర్వహించడం , వాటిలో ముగ్గురి శవపేటికలను మోసిన డాక్టర్. ఆర్ఎస్ గోపకుమార్ గురించి తెలుసుకుందా. నిపా వైరస్ మృతులు కేరళలో పెరుగుతూనే ఉన్నారు. అంత్యక్రియలను జరిపించడానికి సైతం బంధువుల బయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో డాక్టర్‌గా వైద్యసేవలు అందించడమే తన విధి అనుకోకుండా వారి అంత్యక్రియలు కూడా నిర్వహించిన డాక్టర్. ఆర్ఎస్ గోపకుమార్ మహోన్నత మానవత్వాన్ని ప్రదర్శించారు. ఆ భయంకర మహమ్మారి బారినపడి మృతి చెందిన 12 మందికి కోజికోడ్ కార్పొరేషన్ ఆరోగ్య అధికారి డాక్టర్. ఆర్ఎస్ గోపకుమార్ (41) పర్యవేక్షణలో అంత్యక్రియలు జరిపించారు. వాటిలో 3 శవపేటికలను ఆయన మోసారు కూడా.. ఇప్పటివరకు నిపా వైరస్‌కు 17 మంది బలవ్వగా, కోజికోడ్‌లో 14, సమీప ప్రాంతం మలప్పురంలో ముగ్గురు మృతి చెందారు. ఈ వైరస్‌కు మొదటి బాధితుడు మొహ్మద్ సబిత్. ఇతని రక్త నమూనాలను పరీక్షకు పంపలేదు. అతని మృత దేహానికి స్నానం చేయిస్తుండగా అతని చిన్నకుమారుడు, అతని సోదరుడు మూసా ఆ వ్యాధికి గురై మృతి చెందారు. డా.గోపకుమార్ అంత్యక్రియలు నిర్వహించిన వారిలో 17 ఏళ్ల నిపా బాధిత బాలుడు ఉన్నాడు. అతని తల్లి ఇదే

- మిగతా 2 లో

# జిల్లాపరిషత్ పాఠశాలలో 'మన ఊరు-మన బడి'




**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** రాజధాని ప్రాంతం రాయపూడిలోని శ్రీకృష్ణ దేవరాయ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 'మన ఊరు- మన బడి 'కార్యక్రమం జరిగింది. బడిబయట ఉన్న విద్యార్థులను బడికి పంపే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మరీ ముఖ్యంగా 6 నుంచి 10 వ తరగతి విద్యార్థుల్లో డ్రాపవుట్స్ లేకుండా కృషి చేస్తున్నారు. 6వ తరగతి తర్వాత బడి మానేసిన విద్యార్థులు 8వ తరగతిలో చేర్చుకునేందుకు బ్రిడ్జికోర్సును ప్రవేశ పెట్టామన్నారు. ఐదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు 6వ తరగతిలో ప్రవేశించడానికి దరఖాస్తు ఫారాలను అందించారు.

# రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు



**విశాఖపట్నం :** నైరుతి రుణపవనాల రాకతో బంగాళాఖాతంలో ఏర్పడిన అప్పపీడనం బలపడి వాయుగుండంగా మారనుంది. రానున్న 24 గంటల్లో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ శనివారం ప్రకటనలో తెలిపింది. కోస్తా తీరంవెంబడి గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. కాగా ఈ సమయంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతవరణ అధికారులు తెలిపారు. వేటకు వెళ్లకుండా ఉండడం మంచిదని వెల్లడించారు.






రాజధాని వార్తలు
కలం

## ముందుంది ముసళ్ల పండగ

కర్ణాటకలో అతి తక్కువ సీట్లతో జేడీయూ అధినేత దేవెగౌడ కుమారుడు, కుమారస్వామి కర్ణాటక ముఖ్యమంత్రిగా పీఠం అధిరోహించినప్పటికీ దాన్ని నిలుపుకోవడం అంత తేలిక కాదు. దీనికి కారణం కాంగ్రెస్ వర్గాల్లో పదవీ మోజులో చాలా మందే ఉండటమే. వీరి అసంతృప్తిని తొలగించడం అంత సులువుకాదు. సరిగ్గా ఇదే సమయంలో బీజేపీ వీరికి దగ్గరవడానికి ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ జేడీఎస్‌ల కూటమితో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికే 10 రోజుల సమయం పట్టింది. ఏర్చికూర్చి మొత్తం 25 మందికి మంత్రివర్గంలో చోటుకల్పించినా అసంతృప్తులు చల్లారలేదు. జేడీఎస్ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి 15 మందికి, కర్ణాటక బీఎస్పీకి, ప్రజ్ఞావంత జనతా పక్ష పార్టీకి ఒక్కొక్క చొప్పున మంత్రి వర్గంలో చోటు కల్పించారు. ఉత్తరప్రదేశ్ లోనే కాకుండా దేశంలోని మిగతా ప్రాంతంలో మంత్రి పదవి చేపట్టిన పార్టీగా మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్‌వాదీ పార్టీ నిలుస్తోంది. కుమారస్వామి సామాజికవర్గం ఒక్కలిగలకు మంత్రివర్గంలో పెద్దపీట దక్కింది. మొత్తం 9 మంది ఒక్కలిగలు, నలుగురు లింగాయత్‌లు, ముగ్గురు దళితులు, ముగ్గురు మైనార్టీలు, ఇద్దరు కురుబలు, ఈడిగ, ఉప్పర, గిరిజన తెగ, బ్రాహ్మణ కులాల నుంచి ఒక్కొక్కరికి స్థానం లభించింది. చాముండేశ్వరి నియోజకవర్గంలో సిద్దరామయ్యను ఓడించిన జేడీఎస్ నాయకుడు జీటీ దేవెగౌడ, కుమారస్వామి సోదరుడు రేవణ్ణలకు కేబినెట్‌లో చోటు దక్కింది. కాంగ్రెస్ నుంచి ప్రమాణం చేసిన వారిలో డీకే శివకుమార్, కేజే జార్జ్, ఆర్వీ దేశ్‌పాండే, ప్రియాంక్ ఖర్గే, ఆర్‌బీ పాటిల్ తదితరులున్నారు. బీఎస్పీ, కేపీజేపీలకు ఉన్న ఏకైక ఎమ్మెల్యేలు ఆర్‌ఏ మహేశ్, ఆర్. శంకర్‌లకు కేబినెట్ బెర్తులు దక్కాయి. ఈ కేబినెట్‌లో అలనాటి నటి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ జయమాల ఏకైక మహిళా మంత్రి కాగా, 83 ఏళ్ల మనాగులి(జేడీఎస్) అత్యంత పెద్ద వయస్కులు. కొత్త మంత్రులకు ఇంకా శాఖలు కేటాయించాల్సి ఉంది. హోం, నీటిపారుదల, బెంగళూరు అభివృద్ధి, పరిశ్రమలు, ఆరోగ్యం,రెవెన్యూ, గ్రామీణ పట్టణాభివృద్ధి, వైద్యవిద్య, గృహ, కార్మిక, మాతాశిశు సంరక్షణ, భూగర్భ, సాంఘిక సంక్షేమ, పౌరసరఫరాలు, న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాలు ఐటీ, బీటీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, రాష్ట్ర సాంస్కృతిక, క్రీడలు, యువ వ్యవహారాలు, హజ్, వక్ఫ్ మైనార్టీ వ్యవహారాలు పోర్టులు ట్రాన్స్‌పోర్టు అభివృద్ధి పదవులు కాంగ్రెస్ చేపట్టనుంది. ఆర్థిక, ఎక్సైజ్, సమాచార, నిఘా, పాలనా విభాగం, పీడబ్లుడీ, విద్యుత్, సహకారరంగం, పర్యాటక, సాధారణ విద్య, పశుసంవర్ధన, మత్స్య, హార్టీ, సెరికల్చర్, చిన్నతరహా పరిశ్రమలు, రవాణా , చిన్ననీటిపారుదల శాఖలను జేడీఎస్, మిత్రపార్టీ సభ్యులు చేపడతారు.

ప్రస్తుతం 12 మంది సీనియర్ ఎమ్మెల్యేలకు పదవులు దక్కలేదు. వారిలో ఎంబీ పాటిల్, దినేష్ గుండూరావ్,రోషన్ బేగ్, రామలింగారెడ్డి, సతీష్ జార్కిహోలీ,శివశంకరప్పలు ఉన్నారు. దీంతో వీరంతా గుర్రుగా ఉన్నారు. ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేశ్వరన్ వీరిని శాంత పరచడంలో విఫలమయ్యారు. ఏ నిముషంలోనైనా వీరంతా తిరుగుబాటు జెండా ఎగరేసే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హెచ్‌కే పాటిల్ బెంగళూరులోని చాళుక్య సర్కిల్‌లో 200 మంది మద్దతుదారులతో ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే తన్వీర్ సేఠ్‌ఈ అభిమానులు కూడా మైసూరులో నిరసనకు దిగారు. వీటన్నింటినీ సరిదిద్దుకు రావడం కాంగ్రెస్‌కు, ఈ తలనొప్పి భరించడం కుమారస్వామికి పెద్ద సవాలు. ఇంతవరకు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి పోర్టు ఫోలియోలు ప్రకటించలేదు. మళ్లీదీనిలో కూడా అసంతృప్తులు, అలకలు ఉంటాయి. ఐదుసార్లు ఏకబిగిన ఎమ్మెల్యేగా ఎన్నికైన దినేష్ గుండూరావును కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షుడిగా తీసుకోవడంపై అధిష్టానం మీన మేషాలు లెక్కించడంపై ఆయన గుర్రుగా ఉన్నారు. ఇప్పటికే కేపీసీసీ పదవిలో ఉన్న పరమేశ్వరన్ మరో ఇద్దరు లింగయత్‌ల పేర్లతో అధ్యక్ష పదవి కట్టబెట్టడానికి అధిష్టానంతో చర్చిస్తున్నారు. లింగాయత్‌లను ప్రత్యేక వర్గంగా గుర్తించాలని పోరాటం చేసిన ఎంబీపాటిల్, ఈశ్వర్ ఖందీలకు మంత్రివర్గంలో చోటు లభించలేదు.

104 స్థానాలు సాధించిన యడ్యూరప్ప సారధ్యంలోని బీజేపీ కొద్దిలో అధికారాన్ని పోగొట్టుకున్న విషయం తెలిసిందే.. కర్ణాటక పీఠాన్ని అధిరోహించాలని కలలుకంటున్న ఆయన అసంతృప్తులను ఆకట్టుకోవడం అంత కష్టమైన పనికాదు. అదే జరిగితే మే 25న కుమారస్వామి ఎదుర్కొన్న బలపరీక్ష మళ్లీ ఒకసారి ఎదుర్కొక తప్పదు.

# పాఠ్య పుస్తకాలు అందేనా...

- 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం
- ప్రభుత్వ వైఖరితో విద్యార్థులకు ఇక్కట్లు



**రాజధాని ప్రతినిధి, మచిలీపట్నం :** వేసవి సెలవుల అనంతరం జూన్ 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి.ప్రైవేటు పాఠశాలలు ఇప్పటికే తరగతులను ప్రారంభించాము. విద్యార్థులు కోటి ఆశలతో పాఠశాలకు వెళితే వారు చదువుకునేందుకు పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేని పరిస్థితి జిల్లాలో నెలకొంది. జిల్లాలో మొత్తం పాఠశాలలు 4,445 ఉండూగా వాటిలో ప్రభుత్వ పాఠశాలలు 3,157 ఉన్నాయి. మిగిలినవి ప్రైవేటు పాఠశాలలు, దాదాపు 4 లక్షల మందికి పైగా విద్యార్థులు 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్నారు. వీరికి సకాలంలో పాఠ్య పుస్తకాలు అందజేయాల్సిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ప్రింటింగ్ ప్రెస్‌కు ఇండెంట్ పెట్టాల్సి ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది. జిల్లాలో దాదాపు అన్ని తరగతులకు కలిపి 23 లక్షల పాఠ్య పుస్తకాలు అవసరమవుతాయి. ఇంత వరకు ప్రింటింగ్ ప్రెస్ నుంచి జిల్లాకు ఒక్క పాఠ్య పుస్తకం వచ్చిన దాఖలాలు లేకపోవడం గమనార్హం.

**ఈ ఏడాది నుంచి**
**1వ తరగతిలోనూ ఇంగ్లీష్ మీడియం...**

ప్రైవేటు పాఠశాలల నుంచి పోటీని తట్టుకునేందుకు ప్రభుత్వం ఈ ఏడాది నుంచి 1వ తరగతిలోనూ ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 1వ తరగతికి పాత పాఠ్య పుస్తకాలకు బదులుగా నూతన పుస్తకాలు ఇంగ్లీష్ మీడియం ఇవ్వాల్సి ఉంది. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు సకాలంలో అందజేయాలంటే ఇప్పటికే ఆయా మండల కేంద్రాలకు, పట్టణ కేంద్రాలకు పుస్తకాలు సరఫరా కావాల్సి ఉన్నా ఆ ప్రక్రియ ఇంకా ప్రారంభమే కాలేదు. మండల కేంద్రాలకు పుస్తకాలు వస్తే వాటిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకువెళ్లి విద్యార్థులకు అందజేయాల్సి ఉంది. పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచి సిలబస్ పూర్తి చేసే లెక్క ఉంటుందని, పాఠ్య పుస్తకాలు లేకుండా పాఠాలు ఎలా చెబుతామని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు.

**యూనిఫాం సంగతేంటి...**

పాఠశాలల పున:ప్రారంభం నాటికే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫాం అందజేయాల్సి ఉంది. అయితే పాఠ్య పుస్తకాల మాదిరిగానే యూనిఫాం సంగతిని విద్యాశాఖ అధికారులు మరచిపోయారు, ఇవన్నీ ఇలా ఉంటే గత ఏడాది 5,9 వ తరగతులు చదివిన విద్యార్థులు డి-గ్రేడ్ లో ఉంటే వారికోసం జ్ఞానధార పేరుతో ప్రత్యేక తరగతులను విద్యాశాఖ నిర్వహిస్తోంది. గత నెల 28వ తేదీ నుంచి ఈ తరగతులు ప్రారంభం కాగా ఈ నెల 11వ తేదీ వరకు కొనసాగనున్నాయి. వీరు మళ్లీ పాఠశాలకు వెళితే వారికి పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉండని స్థితి నెలకొంది. సోమవారం నుంచి బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించింది. ఇప్పటికే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న విద్యార్థులను జల్లెడ పట్టి తమ పాఠశాలల్లో చేర్పించాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులు లేని స్థితి ఉంది. ఇలాంటి సమయంలో బడిబాట పేరుతో విద్యాశాఖ అధికారులు హడావుడి చేయడం విస్మయం గొలిపే అంశం. అలాగే 8,9 తరగతులు విద్యార్థినులకు సైకిళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఆ దిశగా ఇంత వరకు ఆలోచన చేయడంలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, సైకిళ్లు అందేవిధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

## పెద్దలకు అందలం పేదల బతుకు దయనీయం



**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** విజయవాడ బస్టాండు దగ్గర కృష్ణా నది ఒడ్డున పద్మావతి ఘాట్‌లో ఫుడ్‌కోర్టు పేరిట బడాబాబులకు స్థలాన్ని ప్రభుత్వం ఇటీవల లీజుకు ఇచ్చిందని అక్కడే ఏళ్లతరబడి బతుకుతున్న స్థానికులు తెలిపారు. ఈ స్థలంలో దాదాపు 30 మంది చిన్న చిన్న బండ్లు పెట్టుకుని చిరు ఆహార పదార్థాలు అమ్ముకుని బతుకు జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం లీజుకు తీసుకున్న కాంట్రాక్టర్ కంపెనీ తమను ఖాళీ చేయమన్నారన్నారు. తోపుడు బండ్లు చిన్న స్టాల్స్‌తో ఇక్కడే మేము చేస్తున్న ఈ చిరు వ్యాపారంలో పూర్తి కుటుంబం ఆధారపడుతోందని తెలిపారు. కాంట్రాక్టర్ కంపెనీనీ ప్రాధేయపడగా వారు వేరేచోట తమ బండ్లు పెట్టుకుంటానికి సహాయం చేస్తామన్నప్పటికీ అక్కడ కిరాయి ఎక్కువ చెల్లించలేమన్నారు. సదరు కాంట్రాక్టర్ కంపెనీ జాన్ ఎంటర్‌టైన్‌మెంట్ కు 12 సంవత్సరాలకు ప్రభుత్వం లీజుకిచ్చిందని కంపెనీ ప్రతినిధి 'జె' తెలిపారు. తాము ఇక్కడ అనేక ఫుడ్‌స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని, మెక్‌డోనాల్డ్ పిజ్జా హట్‌లు రానున్నాయని తెలిపారు. మరో 3నెలల్లో ఇక్కడ నిర్మాణం పూర్తి అవుతుందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ఇక్కడ ప్రస్తుతం చిరుఆహార వ్యాపారులకు తమ ఫుడ్ స్టాల్ లకు దగ్గరలోనే స్థలాన్ని కేటాయిస్తామని రాజధాని ప్రతినిధికి తెలిపారు. ఏదిఏమైనా ప్రజలందరికీ అందుబాటులో, ఉండే ఫుడ్‌కోర్ట్ రాబోతుండటం హర్షణీయమైనప్పటికీ చిరుఆహార వ్యాపారులకు నష్టం జరగకుండా ప్రభుత్వం, సదరు కాంట్రాక్టరు చర్యలు తీసుకోమని వారు వేడుకొన్నారు.

## మచిలీపట్నంలో మసూలా బీచ్ ఫెస్టివల్



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** మచిలీపట్టణానికి ఉన్న చరిత్ర విశిష్టతను తెలిపే విధంగా పురాతన పట్టణ సంస్కృతి, సాంప్రదాయాన్ని నేటి తరానికి అందించేందుకు మసూలా బీచ్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందని యువజన, క్రీడలు, న్యాయ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శుక్రవారం స్థానిక ఇంద్రప్రస్థ హోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మసూలా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. శనివారం నుండి సోమవారం వరకు 3 రోజుల పాటు మచిలీపట్నంలో బీచ్ ఫెస్టివల్‌ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.

### విస్తరిస్తున్న ముఖేష్ అంబానీ

## వ్యాపార సామ్రాజ్యం




రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ వ్యాపార సామ్రాజ్యాన్ని అంచెలంచెలుగా విస్తరింపజేసి ప్రపంచ బిలియనీర్ల జాబితాలో చోటు దక్కించుకున్నవ్యక్తి. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా....పార్టీ ఏదైనా....దేశ రాజకీయాలను శాసించగల బడా వ్యాపారవేత్త. తన తండ్రి ధీరూభాయ్ అంబానీ అడుగుజాడల్లో నడుస్తూ ఆ వారసత్వాన్ని కొనసాగిస్తోన్న బిజినెస్ టైకూన్. ఫోర్బ్స్ ప్రపంచపు అత్యంత శక్తిమంతమైన వ్యక్తుల జాబితాలో 36 వ స్థానం దక్కించుకున్న వ్యక్తి. అయితే తన సోదరుడు అనిల్ అంబానీ తో సమానంగా ఆస్తిని దక్కించుకున్న అంబానీ.....నేడు ఇంత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి చాలా కష్టపడ్డాడు. తెలివితేటలు పెట్టుబడిగా పెట్టిన అంబానీకి అదృష్టం కూడా కలిసి రావడంతో తమ్ముడి కన్నా ఎన్నో వేల కోట్ల ఆస్తులు సంపాదించగలిగాడు.

రిలయన్స్ సామ్రాజ్యాధినేత ధీరుభాయి అంబానీ మరణానంతరం ఆయన భార్య కోకిలాబెన్ అంబానీ 2005 లో ఇద్దరు కొడుకులకు ఆస్తిని సమానంగా పంచింది. ఒకే వ్యాపారాన్ని ఇద్దరు పంచుకోకుండా....ఏదో ఒకటే తీసుకోవాలని షరతు విధించింది. దీంతో రిలయన్స్ ఆయిల్ ను ముకేష్ ఎంచుకున్నారు. దీంతోపాటు రిలయన్స్ గ్యాస్ , టెక్స్ టైల్స్ ముకేష్‌కు దక్కాయి. మారుతున్న కాలానికి తగ్గట్లు వ్యాపారంలో రాణిస్తూ ముకేష్ వేల కోట్లు సంపాదించారు. రిలయన్స్ ఆయిల్ నిక్షేపాలు – జాంనగర్ పెట్రోల్ ప్లాంట్ ముకేశ్ తలరాతను మార్చాయి. దీంతో యూపీఎ సర్కార్ సాయంతో పెట్రోల్ ని రిటైల్ బిజినెస్ గా మార్చిన ముకేష్ ...ఆ తర్వాత వెనుదిరగలేదు. జాంనగర్ లో తీసే పెట్రోల్ జాతీయ సంపద అయినప్పటికీ ధర నిర్ణయించే అధికారం రిలయన్స్ కే ఇచ్చింది యూపీఏ. ఆ నిర్ణయంపై తీవ్ర విమర్శలు వచ్చినా...ముకేష్ పట్టించుకోలేదు సరికదా వేల కోట్లు గడించారు. కూరగాయలు – చెప్పులు – బట్టలు – ఎలక్ట్రానిక్స్ చానెల్స్ ఒకటేమిటి అన్నింటిలో రాణించాడు.

అనిల్ అంబానీ రిలయన్స్ కమ్యూనికేషన్, టెలికాం – రిలయన్స్ కాపిటల్ , ఇన్‌ఫ్రా – రిలయన్స్ న్యాచురల్ రిసోర్సెస్ – పవర్‌ని తీసుకున్నాడు. 2005లో రూ.90,000 కోట్లను అన్నదమ్ములిద్దరు సమానంగా పంచుకున్నారు. కానీ సరైన ప్రణాళికలు లేక అనిల్ నష్టాలపాలయ్యాడు. .ఆర్థిక మాంద్యం దెబ్బకు ఇన్ ఫ్రా విపరీతమైన నష్టాలను చవి చూసింది. దానికితోడు రిలయన్స్ కమ్యూనికేషన్ నష్టాలబాటలో పయనించింది. రిలయన్స్ ఎనర్జీ పవర్లు అనిల్ అంబానీ వ్యాపారాన్ని నిలపెట్టాయి. మరోవైపు ముకేష్ జియో దెబ్బకు అనిల్ అంబానీ రిలయన్స్ కమ్యూనికేషన్ రూ.1000 కోట్లు నష్టపోయింది. దీంతో చివరకు తన తల్లిని ఒప్పించి మరీ....ఇద్దరి మధ్య ఒప్పందాన్ని సవరించి రిలయన్స్ కమ్యూనికేషన్స్ లో జియోను లాంచ్ చేశాడు. రిలయన్స్ కమ్యూనికేషన్స్,రిలయన్స్ టెలికాంను ముఖేష్‌తన గ్రూపులోకలిపేసుకున్నాడు. ఇలా వ్యాపారంలో చురుకుకైనా నిర్ణయాలు తీసుకోలేక అనిల్ అంతకంతకూ వెనుకబడగా...ముకేష్ ముందుకు పోతున్నాడు. భారత దేశపు అపర కుబేరుడిగి ఈ ఏడాది ముకేష్ మొదటి స్థానంలో ఉంటే .... అనిల్ అంబానీ 32 వ స్థానంలో ఉన్నాడు. ముకేశ్ అంబానీ ఆదాయం విలువ రూ.2,76,544 కోట్లు ఐతే అనిల్ అంబానీ రెవిన్యూ కేవలం రూ.60,000 కోట్లు మాత్రమే.

# రైళ్లలోనూ లగేజి బాదుడు

- దూరాన్ని బట్టి చార్జీల వసూలు
- తరగతిని బట్టి 70 కేజీల వరకు ఉచితం
- చార్జీతో గరిష్టంగా 150 కేజీలకు అనుమతి
- అందుకు భిన్నంగా ఉంటే ఆరు రెట్లు పెనాల్టీ
- దేశంలోని అన్ని జోన్‌ల్లోనూ స్పెషల్‌డ్రైవ్



**న్యూఢిల్లీ :** రైతంత్లే ప్రయాణికులపై లగేజి బాదుడుకు రైల్వేశాఖ సిద్దమైంది. ఇక ఇష్టం వచ్చినట్టు బండెడు లగేజితో రైళ్లలో ప్రయాణం చేయటం సాధ్యపడదు. దూరాన్ని బట్టి లగేజి చార్జీలను వసూలు చేసేందుకు ఆశాఖ అధికారులు సమాయత్తమయ్యారు. బస్సులు, విమానాల్లో మాదిరిగానే రైళ్లలోనూ లగేజి చార్జీలను వసూలు చేయకపోటంతో, ప్రయాణికులు పాసింజర్ కంపార్ట్‌మెంట్‌లలో పరిమితికి మించి లగేజీతో ప్రయాణం చేస్తున్నారు. దీనివల్ల ఇతర ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపధ్యంలో లగేజి రవాణాపై కఠినంగా వ్యవహరించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ప్రయాణికుల బ్యాగ్‌లు, సూట్‌కేసులకు కూడా బరువు ఆధారంగానే రైళ్లలోకి అనుమతించాలని కూడా రైల్వే అధికారులు నిర్ణయించారు. రైళ్లలో లగేజి రవాణాపై నిబంధనలు ఉన్నప్పటికీ మూడు దశాబ్దాలుగా ఎలాంటి లగేజి చార్జీలను వసూలు చేయాటంలేదు. దీనివల్ల తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలగటంతోపాటు రైల్వేశాఖకు అదనపు ఆదాయం సమాకూర్చే దిశగా అధికారులు చేపడుతున్నారు. పాత విధానాన్ని పూర్తిగా సమీక్షించి పరిమితికి మించి లగేజితో ప్రయాణం చేస్తే భారీగా పెనాల్టీ విధించాలని నిర్ణయించినట్లు రైల్వేశాఖ వెల్లడించింది. ఈ మేరకు రైల్వే సమాచార, ప్రచారశాఖ డైరెక్టర్ వేద్ ప్రకాష్ తెలిపారు. రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థమే ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ప్రయాణ తరగతి ఆధారంగా ఎంత వరకు లగేజిని అనుమతించాలో కూడా ప్రొఫార్మా, నిబంధనలను రూపొందించినట్లు తెలిపారు. పరిమితికి మించి లగేజితో ప్రయాణిస్తున్నట్లు తేలితే ఆరు రెట్లు పెనాల్టీని విధించనున్నట్లు స్పష్టం చేశారు. రైళ్లలో లగేజి రవాణాపై దేశవ్యాప్తంగా అన్ని జోన్‌ల్లోనూ స్పెషల్‌డ్రైవ్ చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.

**ముందుగానే లగేజి తూకం**

విమానాల్లో ప్రయాణికుల లగేజిని అధికారులు ముందుగానే తూకం వేసినట్లుగానే రైల్వే ప్రయాణికుల లగేజిని కూడా ఇకపై ముందుగానే తూకం వేస్తారు. ఒక వేళ ఎవరైనా తూకం వేయించుకోకుండా పరిమితికి మించి లగేజితో ప్రయాణం చేస్తే భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఇందుకోసం తరచూ రైల్వే ప్రయాణికుల లగేజిని తనిఖీలు చేస్తారని అధికారులు తెలిపారు. ఉదాహరణకు స్లీపర్ క్లాస్ ప్రయాణికుడు 500 కిలోమీటర్ల దూరం వరకు 80 కేజీల లగేజితో ప్రయాణం చేయాలనుకుంటే 40 కేజీల వరకు ఉచితంగానూ, అదనపు లగేజి 40 కేజీలకు రూ.109ని పార్శిల్ కౌంటర్‌లో చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఎలాంటి లగేజి చార్జి చెల్లించకుండా ప్రయాణం చేస్తూ తనిఖీల్లో పట్టుబడితేసదరు ప్రయాణికుడు రూ.654 పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు

**లగేజి చార్జిల వసూళ్లు ఇలా...**

రైళ్లలో ప్రయాణికుల తరగతి ఆధారంగా లగేజి చార్జిలను వసూలు చేయాలని రైల్వేశాఖ నిర్ణయించింది. స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించే వారు 40 కేజీల వరకు, సెకండ్ క్లాస్ ప్రయాణికులు 35 కేజీల వరకు ఎలాంటి చార్జి లేకుండానే లగేజిని తీసుకువెళ్లే సౌకర్యం ఉంది. గరిష్టంగా స్లీపర్ కాస్ల్ ప్రయాణికులు 80 కేజీలను, సెకండ్ క్లాస్ ప్రయాణికులు 75 కేజీల వరకు అనుమతిస్తారు.ఫ్రీ లగేజి పోనూ మిగిలిన బరువుకు పార్శిల్ కౌంటర్‌లో చార్జీ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఏసీ ఫస్ట్ క్లాస్‌లో 70 కేజీల వరకు ఉచితంగానూ, ఆపైన 150 కేజీల వరకు చార్జితోనూ ప్రయాణం చేయావచ్చు. అలాగే ఏసీ టూ టైర్‌లో 50 కేజీల వరకు ఉచితంగానూ, ఆపైన 100 కేజీల వరకు ,ఆర్జి చెల్లించి ప్రయాణం చేసే అవకావం ఉంది.

**ఈ కొలతలు ఉంటేనే...**

ఇదిలావుండగా, రైల్వే ప్రయాణికుల బ్యాగ్‌లక కూడా ప్రత్యేకంగా కొలతలు నిర్ణయించింది. 100సీఎం×60సీఎం×25సీఎం (పొడవు, వెడల్పు, ఎత్తు) కొలతలతో ఉన్న లగేజి బ్యాగులను మాత్రమే కంపార్ట్‌మెంట్‌లలోకి అనుమతించాలని కూడా రైల్వేశాఖ నిర్ణయించిటం గమనార్హం. ఈ కొలతలకంటే అధికంగా ఉంటే లకేజి కింద బుకింగ్ చేసుకోవాల్సిందే. ఇందుకోసం పార్శిల్ కార్యాలయంలో అందుకు సంబంధించిన రుసుమును చెల్లించాల్సి ఉందన్నారు. అయితే అ లగేజిని విధిగా పార్శిల్ వ్యాన్‌లోనే వేయాలనే షరతును అధికారులు విధించారు. ఈ నిబంధనలన్నీ రైల్వేలో ఇప్పటికే ఉన్నాయని, అయితే వాటిని ఇక కఠినంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైల్వే అధికారుల తనిఖీల్లో ఎవరైనా ప్రయాణికులు బుకింగ్ లేకుండా లగేజితో ప్రయాణం చేస్తున్నట్లు గుర్తిస్తే, అదనపు లగేజికి ఆరు రెట్లుపెనాల్టీ విధిసామని అధికారులు స్పష్టం చేశారు.

## ఆ డాక్టర్ సేవలు అజరామరం

(మొదటిపేజీ తరువాయి)

వైరస్ సోకి ఐసోలేషన్ (ఒంటరిగా) గదిలో ఉంది. కుమారుడి అంత్యక్రియలు చూసుకునే భాగ్యం కూడా ఆమెకు లేకపోయింది. ఆ బాలుడి పరిస్థితి హృదయ విదారకంగా అనిపించిందని అందుకే హిందూ ఆచారం ప్రకారం అతనికి అంతిమ సంస్కారాలు జరిపించాలని నిర్ణయించుకున్నానన్నారు. 53 ఏళ్ల నిపా బాధితుడి బంధువులకు దీనిపై సమాచారం అందించినా ఎవరూ ముందుకు రాకపోవడంతో అతని అంత్యక్రియలు కూడా నిర్వహించానన్నారు. మరో 19 ఏళ్ల మహిళ నిపా వైరస్ సోకిన భర్తకు సేవ చేసింది అయినా అతను బ్రతకక పోవడంతో విరక్తి చెందింది. అదే సమయంలో ఆమెకు కూడా వైరస్ సోకిందని కొందరు ఆమెను ఆసుపత్రికి తీసుకు రాగా ఆమెను పరీక్షిస్తున్నామని ఇంతలోనే విషం తాగి మరణించిందన్నారు. అయితే ఆమెకు నిర్వహించిన పరీక్షల్లో నిపా వైరస్ లేదని రిపోర్టు వచ్చిందన్నారు. 61 ఏళ్ల మూసా మృత దేహానికి కూడా అంతిమ సంస్కారాలు నిర్వహించామని అతని ఇద్దరు కుమారులు, సోదరుడి భార్య నిపావైరస్‌కు బలయ్యారన్నారు.

జాతీయ వ్యాధి కేంద్ర నివారణ (ఎన్‌సీడీసీ) నిపుణులు అత్యంత జాగ్రత్తలతో నిపా మృత దేహాలను దహనం, లేదా భూస్థాపితం చేస్తున్నారు. మృతుడి దేహం నుంచి వచ్చే ఎటువంటి పదార్థమయినా వైరస్ సోకుతుంది. అందువల్ల అంత్యక్రియలు నిర్వహించేవారు ప్రత్యేకమైన గ్లౌజులు, గౌను, ఎన్ 95 మాస్క్ , కంటికి రక్షణ నిచ్చే కవచం, బూట్లకు కవర్ వాడాల్సి ఉంటుంది. మృతులను సమాధి చేయడానికి 10 అడుగుల గుంత తీసి, 5 కేజీల బ్లీచింగ్ పౌవడ్ చల్లి, మృత దేహాలను గాలి చొరబడని ప్లాస్టిక్ బ్యాగ్‌లో పెట్టి గుంతలో పూడ్చుతున్నారు. ఈ కార్యక్రమాల్లో పూనాలోని జాతీయ వైరాలజీ సంస్థకు చెందిన డాక్టర్. రేష్మా సాహే కూడా ఉన్నారు. ఆమె ఎబోలా కేసులకు చికిత్స అందించారు. ఎబోలాకు మృతులకు నిర్వహించినట్లే నిపా వైరస్ మృతులకు కూడా అంత్యక్రియలు నిర్వహించామన్నారు. చనిపోయిన 12 మందిలో 8 మందికి నిపా వైరస్ పాజిటివ్ రాగా, నలుగురికి నెగటివ్ గా రిపోర్టు వచ్చింది. మిగతా 9 మంది డా. గోపకుమార్ ఆధ్వర్యంలో వారి బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు.

# సౌదీ మహిళలకు స్వేచ్ఛా వాయువులు

ఆమె







సౌదీ రాజుగా మహ్మద్‌బిన్ సల్మాన్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆదేశంలో మహిళలకు స్వేచ్ఛావాయువులు పీల్చుకునే అవకాశం కలిగించారు. దీంతో ఆర్థిక, సామాజిక రంగాల్లో పెనుమార్పులు సంభవించనున్నాయి. మహిళలకు కారు డ్రైవింగ్, సినిమా థియేటర్లలో ప్రవేశం, స్పోర్ట్స్ తిలకించే వెలుసుబాటుతో పాటు ఆసక్తిగల యువతులు సైన్యంలో చేరే అవకాశం కూడా కల్పిస్తూ కీలకమైన సంస్కరణలు చేపట్టారు. ఇంతకుముందు మహిళా డ్రైవింగ్‌పై నిషేధం ఉండేది. ఇందుకోసం 1990 నుంచి మహిళలు ఆందోళనలు చేపట్టారు. 2011లో మందల్ అల్ షరీఫ్ అనే మహిళ కారుడ్రైవింగ్ చేస్తూ యూట్యూబ్‌లో పెట్టినందుకు అక్కడి కోర్టు ఆమెకు 9 రోజుల జైలు శిక్ష విధించింది. ఇందుకు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు పెల్లుబికాయి. అలాంటి దేశంలో ఇప్పుడు యువతులు స్వతంత్రంగా తమ కార్లను డ్రైవింగ్ చేసుకునేందుకు లైసెన్సులు ఇవ్వడమే కాకుండా వారి కోసం కొత్త కార్ల షోరూంలను కూడా ప్రారంభించారు. ఇందులో పురుషులకు ప్రవేశం నిషిద్ధం. ఇది వరలో తప్పకుండా పురుషుడు డ్రైవింగ్ చేస్తేనే మహిళలు కారులో ప్రయాణించాలని ఉండేది. సౌదీ రాజు ఈ సంస్కరణలు చేపట్టడానికి కారణం విదేశాల నుంచి డ్రైవర్లుగా అనేక మంది వచ్చేవారు. వారికి అనేక దీనార్లు జీతంగా ఇవ్వవలసి వచ్చేది. ప్రస్తుతం ఈ చేపట్టిన ఈ చర్యల ద్వారా వారి ఆర్థిక వనరులు పటిష్టమవుతాయి.

ఇదివరలో అక్కడి మహిళలు సినిమా చూడాలంటే టీవీల్లో వచ్చిన సినిమాలనే చూడాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు వారికి సినిమా హాళ్లకు వెళ్లే వెలుసుబాటు కూడా కల్పించారు. ఇంతకు ముందు సినిమాకు వెళ్లాలంటే బహ్రెయిన్, లేదంటే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు వెళ్లాల్సి ఉండేది. అలాగే వారు ముఖంపై కప్పుకునే వస్త్రం కూడా వారి నిర్ణయానికే వదిలేశారు. అంటే దానిపై ప్రస్తుతం పట్టింపు లేదన్నమాట. ఇక దేశ సైన్యంలో కూడా చేరి దేశసేవ చేయొచ్చు. ఇందుకోసం హైస్కూలు విద్య పూర్తి చేసిన 25 నుంచి 35 ఏళ్ల మహిళల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. రియాద్, మక్కా, మదీనా, అల్‌ఖస్సిం ప్రాంతాల మహిళలు సైన్యంలో ప్రవేశించడానికి అర్హులు. అంతేకాదు వారు తప్పనిసరిగా వారి పురుష సంరక్షకుడి నుంచి ఎటువంటి అభ్యంతరం లేదని లేఖ సమర్పించాల్సి ఉంటుంది. అంటే తండ్రి, సోదరుడు, భర్త, లేదా కుమారుడి నుంచి ఈ అనుమతి పత్రాలు తప్పని సరి. మానసిక ఉల్లాసాన్ని కలుగ చేసే క్రీడలను కూడా ఇకపై స్త్రీలు తిలకించవచ్చు. అందుకోసం వారిని జాతీయ స్టేడియంలోకి అనుమతిస్తారు. మరీ ముఖ్యంగా ఫుట్‌బాల్ చూసేందుకు..మరో ముఖ్యమైన విషయం ఏమంటే మహిళల కోసం రాజు సల్మాన్ ఒక నగరాన్నే నిర్మిస్తున్నారు. ఇందుకోసం 29.6 మిలియన్లను ఖర్చు చేస్తారు. ఈ ప్రతిపాదని 2003లోనే వచ్చింది. అంతేకాదు సౌదీ అరేబియా ప్రసుతం ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో భారీ పెట్టుబడులు పెడుతోంది. ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ అధికారి అహ్మద్ బిన్ అఖ్విల్ అల్ ఖతిబ్ మాట్లాడుతూ ఇ 64 బిలియన్ డాలర్లను ఖర్చుపెట్టబోతున్నామన్నారు. ఏదిఏమైనా సౌదీ మహిళలు తమ సత్తా నిరూపించుకోబోతున్నారు. వారికి ఆల్ ది బెస్ట్ చెబుదాం..

# కళాకారులకు పురస్కారాలు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో హస్త కళలను ప్రొత్సహించే క్రమంలో ప్రతిభావంతులైన కళాకారులకు పురస్కారాలు అందచేసి ఘనంగా సత్కరించాలని నిర్ణయించినట్లు ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ జీఎం ఐవీ లక్ష్మీనాథ్ తెలిపారు. ఈమేరకు ఆయన ప్రకటన జారీ చేశారు. హస్తకళాకారుల్లోని నైపుణ్యాన్ని గుర్తించి, వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమం దోహదం పడుతోందన్నారు. అత్యుత్తమ కళాఖండము విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన కళాకారులకు రూ.25వేల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాలను అందచేస్తామన్నారు. అలాగే నైపుణ్య పరంగా మరో 7 కళాఖండాలకు గాను ఒక్కొక్క కళాకారునికి రూ.10వేల నగదును అందించడంతోపాటు ప్రశంసా పత్రాలతో సత్కరిస్తామన్నారు. పురస్కారాలకు ఎంపికైన కళాకారులకు ప్రయాణపు ఖర్చులతోపాటు దినసరి భత్యం చెల్లిస్తామన్నారు. దరఖాస్తులు జూలై 31వ తేదీలోపు అందచేయాలన్నారు.

ఆసక్తి కలిగి కళాకారులు తమ దరఖాస్తులకు పూర్తి చేసి 4 పాస్‌పోర్ట్ ఫోటోలను జత చేయాలన్నారు. దరఖాస్తులు 'ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లేపాక్షి హస్త కళల ఎంపోరియం మొదటి అంతస్తు, గాంధీనగర్, విజయవాడ'తో పాటు తమ ప్రాంతాల్లోని లేపాక్షి షోరూమ్‌ల నుంచి పొందవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు మొబైల్ నెంబరు 98480 49636, ల్యాండ్‌లైన్ ఫోన్ నెంబరు 0866-2578099లో సంప్రదించాలని లక్ష్మీనాథ్ కోరారు.

# 2013-భూసేకరణ చట్టసవరణ

- మూడు రాష్ట్రాల కోసమే..
- రాహుల్ మద్దతుతో న్యాయపోరాటం
- పీసీసీ ఉపాధ్యక్షుడు నాదెండ్ల మనోహర్




**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ప్రభుత్వాలు తమకు అనుకూలంగా 2013-భూసేకరణ చట్టాన్ని మార్చుకుంటున్నాయని, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రరాష్ట్రాల కోసమే ఈ చట్టానికి సవరణలు తీసుకొచ్చారని పీసీసీ ఉపాధ్యక్షులు నాదెండ్ల మనోహర్ ఎద్దేవా చేశారు. విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లోని పీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రైతులకు తీవ్రమైన అన్యాయం చేస్తోందన్నారు. రాజధాని కోసం భూసేకరణ చేసిన ప్రభుత్వం ఒక్క రైతుకు కూడా న్యాయం చేయలేదని కోర్టు ఆక్షేపించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. గతంలో సెజ్‌ల కింద 9,308 హెక్టార్ల భూమిని కేటాయిస్తే.. అందులో దాదాపు 3,324 హెక్టార్లు నిరుపయోగంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించకపోగా ... 2013 భూసేకరణ చట్టసవరణతో రైతులను భయాందోళలకు గురిచేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. భూసేకరణ చట్టసవరణలపై రాజకీయలకు అతీతం గా ఉమ్మడి పోరాటానికి సిద్ధం కావాలని రైతులకు పిలుపు నిచ్చారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మద్దతుతో ఈ అంశంపై న్యాయస్థానంలో పోరాడతామని స్పష్టం చేశారు. పీసీసీ ఉపాధ్యక్షుడు పక్కాల సూరిబాబు, డీసీసీ అధ్యక్షుడు ధనేకుల మురళీ, ఆదినారాయణ, అమర్ పాల్గొన్నారు.

# కాలమ్

## ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత రెసిడెన్షియల్ ఫ్రీహాస్టల్

ఇంజనీరింగ్ విద్య ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో గల వారికి మాత్రమే ఇంజనీరింగ్ చదవాలని ఆశక్తి ఉంది. ఆర్థికంగా వెనుకబడిన వారికి తెలియజేయండి వైట్ రేషన్ కార్డు కలిగిన వారికి)
2018 ఎంసెట్ ఈస్ట్ రాంక్ కార్డు కలిగి ఉండాలి
ఎంసెట్ క్వాలిఫై అవ్వకపోయినా పరవాలేదు.
వివరాలకు
పి.గణపతి ఫోన్ : 9133034116
ఇతర గ్రూపులకు పంపండి పేద విద్యార్థులకు సహాయంచేయండి
కాసింత పేద విద్యార్థులకు సహాయం చేద్దాం.





## వీఐటీని సందర్శించిన అమెరికన్ కాన్సులేట్ బృందం



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** అమరావతిలోని వీఐటీ-ఏపీ యూనివర్సిటీని అమెరికన్ కాన్సులేట్ బృందం సందర్శించింది. వర్సిటీలో ల్యాబ్స్, లైబ్రరీ, తరగతి గదులను పరిశీలించింది. అమెరికాలోని పర్ డ్యూ, న్యూయార్క్ స్టేట్ యూనివర్సిటీ, రోచెస్టర్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్, మిచిగాన్ డీర్ బోర్న్ యూనివర్సిటీలతో పాటు పలు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో తమ వర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ఈ సందర్భంగా వీఐటీ-ఏపీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్ విశ్వనాథన్ వివరించారు. ఇంటర్నేషనల్ ట్రాన్సఫర్ ప్రోగ్రాం ద్వారా బీటెక్ రెండు సంవత్సరాలు వీఐటీ ఏపీలో, మిగతా రెండేళ్లు అమెరికాలో చదివేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. యూఎస్ వర్సిటీల్లో చదివే భారతీయ విద్యార్థుల్లో ఎక్కువ మంది ఏపీ నుంచి వచ్చేవారే ఎక్కువని కాన్సులెట్ వైస్ కౌన్సిల్ చార్లెస్ స్పెక్ట్ అన్నారు. రాబోయే రోజుల్లో అమెరికాలో చదివేందుకు అవసరమైన స్కాలర్‌షిప్‌లపై అవగాహన కల్పించేందుకు విఐటీ- ఏపీతో కలిసి పని చేయనున్నట్లు కల్చరల్ ఆఫైర్స్ అసిస్టెంట్ సెంథిల్‌కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో యూఎస్ ఇండియా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ రీజనల్ ఆఫీసర్ మోనికా సేటియా, వీఐటీ-ఏపీ వర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ శుభకర్, రిజిస్ట్రార్ డాక్టర్ సిఎల్వీ శివకుమార్ పాల్గొన్నారు.

## లంక భూములను పరిశీలించిన ఎస్సీ కమిషన్ మెంబర్



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాజధాని అమరావతి ప్రాంతంలోని లింగాయపాలెంలో జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ కె. రాములుతో స్థానిక దళిత రైతులు తమ సమస్యలను వివరించారు. ఈ సమావేశానికి తుళ్లూరు మండలంలోని లింగాయపాలెం, రాయపూడి, ఉద్దండరాయునిపాలెం, నవులూరు, కురగల్లు, ఐనవోలు గ్రామాల అసైన్డ్ రైతులు హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం లాండ్ స్కీమ్‌లో రైతులకు ఎకరాకు 1450 గజాలు ఇస్తుందని కాని దళితులకు, పేద రైతులకు ఉన్న లంకభూములకు 1000 గజాలు, 600 గజాలు, 250 గజాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. లంకభూములలో కూడా జరీ భూములతో సమానంగా మూడు పంటలు పండుతాయని మాకు కూడా 1450 గజాలు ఇవ్వాలని రైతులు కోరారు. రైతులకున్న లంకభూముల ప్రాంతాన్ని రాములు పరిశీలించారు. తరువాత దళితులకు, పేద రైతులకు లాండ్ పూలింగ్ స్కీంలో కాకుండా తక్కువ ప్యాకేజీ ఎందుకిస్తున్నారని అక్కడకు వచ్చిన అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమానికి ఆర్డీవో, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీ నాయక్, మండల ఆర్ఐ, సీఆర్‌డీఏ సిబ్బందిని ప్రశ్నించారు. సత్వరమే సమాన ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మోడీ హత్యకు మావోయిస్టుల కుట్ర?

- లేఖలు స్వాధీనం చేసుకున్నామన్న పోలీసులు
- ఐదుగురు నిందితులకు కోర్టు రిమాండు



**న్యూఢిల్లీ :** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నాటి సీన్ పునరావృతం అవుతుందా? లేక వేగంగా ప్రజాదరణ తగ్గిపోతున్న సూచనలు స్పష్టంగా కనిపించడంతో తిరిగి పట్టును సాధించుకునేందుకు ప్రధాని నరేంద్రమోడీని మావోయిస్టులు హత్య చేయడానికి కుట్ర పన్నారని పోలీసులు ఆరోపిస్తున్నారు. అనే సందేహాలు వ్యక్తంమౌతున్నాయి. కుట్రకు సంబంధించిన లేఖలను స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. వీరిని ఇక్కడి సెషన్స్ కోర్టుకు హాజరుపరచగా రిమాండు విధించినట్టు పోలీసులు వెల్లడించారు. ఇదంతా పోలీసులు అల్లిన కథేనని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. కేంద్ర మంత్రి ఒకరు నిందితులకు అనుకూలంగా మాట్లాడినట్టు తెలుస్తోంది. మోడీ హిందూఫాసిస్టు పాలనను అంతమొందించేందుకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని హతమార్చిన రీతిలోనే మోడీని హతమార్చాలని తాము స్వాధీనం చేసుకున్న లేఖల్లో మావోయిస్టులు చర్చించినట్టు పోలీసులు తెలిపారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడీని హతమార్చాలని ఉగ్రవాదాలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రచారం చేసుకున్నారు. అయితే, ఎన్నికలు ముగిశాక దాని ఊసే ఎక్కడా లేదు. సోషల్ మీడియాను ఉపయోగించుకుని కర్ణాటకలోనూ లబ్ధిపొందేందుకు బీజేపీ వ్యూహంపన్నినట్టు ఒక వీడియో ప్రసారమైంది. నిందితులైన సుధీర్ దావ్లే (ముంబై), రోణాజాకట్ విల్సన్ (ఢిల్లీ), న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్, శోమాసేన్, మహేష్ రాట్ (నాగపూర్)లను అరెస్టు చేసినట్టు పోలీసులు చెప్పారు. దాడులు సాగించినట్లైతే ప్రజలలో తమకు ఆదరణ పెరుగుతుందని మావోయిస్టులు మరో లేఖలో చర్చించినట్టు పేర్కొన్నారు. ఈ లేఖలను ఎప్పుడు స్వాధీనం చేసుకున్నారో పోలీసులు చెప్పలేదు. ఈ ఐదుగురు నిందితులలో ఒకరి ఢిల్లీ నివాస గృహం నుంచి ఆ లేఖలు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. రాజీవ్‌గాంధీని మానవబాంబు ద్వారా ఎల్‌టీటీఈ హతమార్చింది. మోడీని హతమార్చడానికి సంబంధించిన అంశాన్ని మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో లేదా సెంట్రల్ కమిటీ చర్చించాలని కూడా ఆ లేఖలో ఉన్నట్టు పేర్కొన్నారు. దళితులపైన దమనకాండ సాగిస్తున్నారని, దీనిని నిరోధించాలంటే మోడీని హతమార్చాలని మావోయిస్టులు భావిస్తున్నట్టు పోలీసులు చెపుతున్నారు. ఇదంతా పోలీసుల సృష్టి అని కాంగ్రెస్, వామపక్షాలు వ్యాఖ్యానించాయి. పోలీసుల ఆరోపణ నిగుతేలాలంటే కోర్టు విచారణే సరైన మార్గమని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.


# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్:9440662699

## ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

వెంకటపాలెం
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 951515393

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

## షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

## హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## విద్యా సంస్థలు

ఐనవోలు
విఐటీ-ఏపీ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2370444


నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2343000

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 9493170689


# మామిడి రసాన్ని పీల్చేసిన దళారులు

- రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిన జీజన్
- రూ.3.28 కోట్ల కాయల ఎగుమతి
- మార్కెటింగ్‌శాఖ ఆదాయం రూ.38.23లక్షలు



**రాజధాని ప్రతినిధి,విజయవాడ :** ఆసియాఖండంలో కెల్లా అతి పెద్ద మార్కెట్‌గా పేరొందిన కృష్ణాజిల్లా నున్న మామిడి మార్కెట్ నుంచి పొరుగు రాష్ట్రాలకు లక్షా 60 వేల 442 మెట్రిక్ టన్నులకు గాను రూ.3 కోట్ల 20 లక్షల 88 వేల 400 విలువైన మామిడి కాయలు ఎగుమతి అయ్యాయి. విజయవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ. 38 లక్షల 23 వేల 800 సెస్సు రూపంలో ఆదాయం లభించింది. ఈ సీజన్‌కు సంబంధించి మామిడి సీజన్ ముగియనున్నది. ఇప్పటికే 95 శాతానికి పైగా మామిడి సముదాయాల్లో మామిడి వ్యాపార లావాదేవీలు పూర్తయ్యాయి. మామిడి రసాన్ని దళారులు పీల్చేయటంతో ఈ సీజన్ రైతుకు దండగగా మారింది.మామిడి రైతుల ప్రయోజనాల కోసం అనేక నిబంధనలు రూపొందిస్తున్నామని పాలకులు పదేపదే చెప్పినప్పటికీ ఆచరణలో మాత్రం రైతులకు కష్టాన్ని మిగిలిస్తూ మామిడి సీజన్ ముగుస్తోంది. ఢిల్లీ సేట్స్, కమీషన్ ఏజెంట్ల కబంధహస్తాలో మామిడి మార్కెట్ ఉందని మార్కెట్‌కు వచ్చిన రైతులు బాహాటంగా విమర్శిస్తున్నారు. రైతుల ప్రయోజనాల్ని పరిరక్షించటంలో అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నున్న మామిడి మార్కెట్‌లో ధరల నిర్ణయం సక్రమంగా లేకపోవటంతో రైతులకు కుచ్చుటోపీ పెట్టారనే నిరసన వ్యక్తం అవుతోంది. ఆరుగాలం కష్టించిన రైతుపై ప్రకృతి ఆటుపోట్లకు తోడు అధికారులు, ప్రభుత్వ విధానాల దెబ్బ పడింది. కనీస మద్దతు ధర, ఇతర మార్కెట్లలో వున్న ధరలు నున్న మామిడి మార్కెట్‌లో అందించటంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలం అయ్యింది. దీంతో మామిడి పండించిన రైతుకు ఆశించిన ఆదాయం సమకూరలేదు. దీంతో ఈ మామిడి సీజన్ రైతుకు తీవ్ర నష్టాన్ని మిగల్చింది. నున్న మామిడి మార్కెట్ నుంచి రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు మామిడి కాయలు ఎగుమతి అయ్యాయి. టన్ను మామిడికాయ ధర సగటున రూ.25 వేల లోపు ధర నున్న మామిడి మార్కెట్‌లో లభించింది. అయితే ఇతర మార్కెట్లలో రూ . 40 నుంచి 50 వేల మధ్య టన్నుకు సగటు ధర లభించింది. గత సీజన్‌తో పోల్చితే సెస్సు ఆదాయం మార్కెటింగ్‌శాఖకు తగ్గింది. గడిచిన సీజన్‌లో రూ. 51 లక్షల 47వేల 300 సెస్సు ఆదాయం లభించగా, ఈ సీజన్‌కు సంబంధించి 38లక్షల 23 వేల 800 సెస్సు ఆదాయం లభించినట్లు మార్కెటింగ్ లెక్కలు చెబుతున్నాయి.

# చల్లని కాశ్మీర్‌లో ..

# చల్లారని విద్వేషాలు...

**తెల్లని కాన్వాసుపై పొందికగా గీసిన అందాల హరివిల్లు కాశ్మీర్.. అక్కడి మంచుకొండలు, సరస్సులు, తులిప్ పూల సొదర్యం, ప్రపంచంలోనే పేరెన్నికగన్న (రక్తాన్ని శుద్ధిచేసే) కుంకమ పువ్వు, కాశ్మీర్ గొర్రెల నుంచి తీస్తున్న మేలైన ఊలు .. జాతి, కుల,మత బేధాలు లేకుండా యుగళగీతంలో సాగిన హిందూ, ముస్లింల ఐక్యత ...భూలోక స్వర్గంగా కవులు,కళాకారులు వర్ణించిన ఆ ప్రాంతం ఇప్పుడు తుపాకీమోతలతో దద్దరిల్లుతోంది.**





ప్రజలు, సైన్యం ఇద్దరూ ఈ దేశం వారే .. అయినా ఒకరి పొడ మరొకరి గిట్టడంలేదు. ఈశాన్య రాష్ట్రాల్లోనే కాకుండా, జమ్ముకాశ్మీర్‌లో కూడా ఈ పరిస్థితి నెలకొంది. కారణం మా హక్కులు హరిస్తున్నారని కాశ్మీరీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తుండగా, విదేశీయులకు, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడమే కాకుండా అక్కడి ప్రజలు వేర్పాటు వాద సంస్థ చేతుల్లో కీలుబొమ్మలుగా మారి దాడులు చేస్తున్నారని సైన్యం చెబుతోంది. ఇక్కడి ముస్లిం యువకులకు ఏమాత్రం రక్షణ లేకుండా పోతోందని ఉగ్రవాదుల పేరుతో వారిని చిత్ర హింసలపాలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అంతేకాదు సైన్యం బాలికలు,మహిళలపై అఘాయిత్యాలు జరుపుతున్నారని ఆమ్నెస్టీతో సహా అన్ని అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నాయి. ముస్లింలు హిందువులపై దాడులు జరిపారని, ఇప్పటికీ కాశ్మీరీ హిందూ పండిట్లు శరణార్థ శిబిరాల్లో మగ్గుతున్నారని హిందువుల చెబుతున్నారు. సైన్యం ముస్లింలను ఉగ్రవాదులుగా చూస్తోందని వారిని చిత్రవధలు గురిచేస్తోందని ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులకు అభద్రతలో ప్రజలు బతకడానికి కారణం రాజకీయ పార్టీలే అని చెప్పక తప్పదు.

ఇది చాలదన్నట్లు సైన్యంలో కూడా కులమత విద్వేషాలను రెచ్చగొట్టిన ఆర్ఎస్ఎస్ అక్కడి పరిస్థితిని దారుణంగా మార్చింది. అక్కడి ముస్లింలో ఈ ప్రభుత్వం మాది కాదు...అనే పరాయీకరణ భావనకు తెరలేపింది. అదే సమయంలో అక్కడి హిందువుల్లో మతభావాలను రెచ్చగొట్టింది. దీంతో అందమైన కాశ్మీర్‌లోయ నిత్య అల్లర్లతో అట్టుడుకుతుంది.

పరాయీకరణ భావను పోగొట్టి ప్రజల్లో ప్రేమాభిమానాలను నింపాల్సిన కేంద్ర ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయింది. గతేడాది ఏప్రిల్ 14న రాళ్లు విసురుతున్న ఆందోళనాకారుల నుంచి రక్షించుకోవడం కోసం అప్పుడే ఓటు వేసి బూత్ నుంచి వెలుపలికి వచ్చిన ఫరూక్‌దార్‌ను భద్రతాదళాలు వారి జీపుకు కట్టి మానవ కవచంగా వాడుకున్నాయి. ఇప్పటివరకు ప్రజల భద్రతకు భరోసాగా నిలిచిన భద్రతాదళాలు ఈ అమానుష చర్యకు పూనుకోవడం దేశవాసులను నిర్ఘాంత పరిచింది. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం దీనిని నిరసిస్తుంటే.. సైనికాధికారులు ఆ అమానుష ఘటనకు పాల్పడిన మేజర్ గొగోయ్‌కు సైనిక పురస్కారం అందించి స్థానికుల మనోభావాలను దెబ్బతీశారు. జూన్ నెల ప్రారంభంలో ఆందోళనాకారులు సీఆర్పీఎఫ్ దళాలపై రాళ్లు రువ్వుతుండగా వారిని అడ్డుకునే నెపంతో వారి మీద నుంచి తొక్కించుకుంటూ వాహనం వెళ్లడం మరో కీచక చర్య. ఈ ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రికి తరలిస్తుండగా, వారిలో ఒకరు మార్గ మధ్యంలోనే మృతి చెందారు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ మాట్లాడకపోవడంపై మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా ఘాటుగా స్పందించారు. ఈనెల 29 నుంచి అమర్ నాథ్ యాత్ర ప్రారంభం కానుండగా, రాజ్‌నాథ్‌సింగ్ అక్కడి వేర్పాటు వాదులతో చర్చలకు వెళ్లనున్నారు. ఈ దేశంలో పుట్టిన వారంతా ఈ దేశపు బిడ్డలే అని సమానత్వం, సహోదర తత్వం, సమైఖ్యతా విధానం పెంపొందించే విధంగా ఆయన చర్చలు జరుపుతారని ఆశిద్ధాం...

– బోస్

## కారుచీకట్లో కాంతి రేఖ సందీప్




అల్లర్లు, హింస,పోలీసు కవాతులు, అష్టదిగ్బంధాల మధ్య నలిగిపోతున్న కాశ్మీరు యువతకు ఆశాకిరణం యువ ఐపీఎస్ అధికారి సందీప్ చౌదరి (32). ఈయన పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌కు చెందినవారు. యువత విద్రోహ చర్యలకు పాల్పడటానికి కారణం నిరుద్యోగమే కారణమని గుర్తించిన ఆయన ఉచితంగా యూపీఎస్సీ కోచింగ్ ఇవ్వడం ప్రారంభించారు. ఇందులో జమ్ముకాశ్మీర్ సబ్ఇన్‌స్పెక్టర్లు, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు వంటి అన్ని పోటీ పరీక్షలకు ఆయన ఆధ్వర్యంలో కోచింగ్ ఇస్తున్నారు. మే 30న కేవలం 10 మందితో ప్రారంభమైన ఈ కేంద్రం వారంలో 150 మందికి చేరుకుంది.

ఈ ఐపీఎస్ అధికారి మరో కోణంలో కూడా ఆదర్శవంతంగా నిలిచారు. ఆయన చదువుకోసం ఒక్కపైసా కూడా ఖర్చుపెట్టలేదు. అంతా ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో)లోనే స్నేహితులు, సీనియర్ల మార్గదర్శకత్వంలో చదివానంటున్నారు 2011 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సందీప్ చౌదరి. యూపీఎస్సీ పరీక్షలకు ముందు ఆయన బ్యాంకు అధికారిగా పనిచేశానన్నారు. ఏ పరీక్షలు రాసినా కోచింగ్ క్లాసులకు వెళ్లకుండానే విజయం సాధించామన్నారు. నిజానికి సరైన ప్రణాళికతో పోటీ పరీక్షలకు సిద్ధపడితే కోచింగ్ అవసరం లేదని ఆయన వెల్లడించారు. ప్రతిరోజు 8 నుంచి 10 గంటల మధ్య ఆయన విద్యార్థులకు పోటీపరీక్షలపై శిక్షణ ఇస్తారు. దేశంలోని విద్యావిధానం అందిరికీ అందుబాటులో లేదని చెప్పే చౌదరి మెట్రోపాలిటన్ సిటీ విద్యార్థులకు గ్రామాల విద్యార్థులకు మధ్య అంతరం ఎక్కువగా ఉంటోందన్నారు. జాతీయ చర్చల్లో పాల్గొనడం ద్వారా దేశ స్వరూపం తెలుస్తుందని ఆ వైపుగా వారిని ప్రోత్సహిస్తున్నానన్నారు. విద్యావ్యాప్తి ద్వారా మాదక ద్రవ్యాల నివారణ చేపట్టవచ్చన్నారు. యువతకు మార్గదర్శకత్వం నెరపడం ద్వారా పటిష్టమైన భారతావని పునాదులు పడతాయని ఆయన విశ్వసిస్తున్నారు. ఏది ఏమైనా ఉద్యోగ బాధ్యతలతోపాటు నిరుద్యోగుల సమస్యను కూడా చేపట్టిన సందీప్ దేశానికి ఆదర్శం.

**( ప్రపంచం మొత్తం శాంతి సహజీవనాలతో వర్థిల్లేట్లు మా ప్రార్థన ఆలకించండి అల్లాహ్)**

## ఆత్మకు మాత్రమే శాంతా?




'విద్వేషంతో రగిలిపోతున్న ఈ దేశాన్ని వెలుగులోకి నడిపించుదాం. ఈ దేశపు బాలలు అజ్ఞాన చీకట్లలో మునిగి పోకుండా మనమంతా ఒక సృజానాత్మక ప్రపంచాన్ని నిర్మించుకోగలమని ఆశిస్తున్నా..మా తాత నాతో చెప్పారు. నేను మట్టిని... నాతో ఉన్నదంతా మట్టే.. మట్టిలోనే పుట్టాం... మట్టిలో పెరిగిందే తిన్నాం... మట్టి.. మనమంతా గుప్పెడు ధూళి.. అందులోనే మనమంతా కలిసిపోయేది.. మన అందిరి గమ్యం అదే.. ఏమతం అక్కడకు చేరుకోకుండా నిరోధించలేదు.. మానవుడి అంతిమ ప్రయాణం అక్కడికే.. ఎంతటి వారైనా ..అయితే మనమంతా శాంతితో బతికి ఎందుకు అక్కడ చేరుకోలేం.. ఆత్మకు మాత్రమే శాంతి ఉండాలని (రెస్ట్ ఇన్‌పీస్) ఎందుకు కోరుకుంటున్నాం.. మనం శాంతిగా ఎందుకు జీవించ లేకపోతున్నాం..'

అని ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధి సుప్రీత్ కౌర్ నిముషంన్నర ప్రసంగించగానే సభ్య దేశాలన్నీ మూడు నిముషాలపాటు చప్పట్లు చరిచారు. ఒక్కసారి ఆలోచించండి మనల్ని దేవుడు పుట్టించింది శాంతి, స్నేహ సంబంధాలతో జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి, మతాలతో మారణహోమాన్ని సృష్టించడానికి కాదు... కాదంటారా ?...

## ట్రంప్ సరే...మోడీ మాటేమిటి ?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం అధ్యక్షనివాసం వైట్‌హౌస్‌లో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ట్రంప్ ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్ని పక్కన పెట్టి గత ఏడాది ఇఫ్తార్ విందు ఇవ్వలేదు. ఈ ఏడాది వివిధ ముస్లిం దేశాల రాయబారులను శ్వేతసౌధానికి ఆహ్వానించి ఘనంగా విందు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో అందరి భద్రత, శ్రేయస్సు కోసం ముస్లింల నుంచి సహాయ సహకారాలు కావాలని ట్రంప్ కోరారు. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ముస్లిం దేశాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని దేశాలపై ప్రయాణ నిషేధం కూడా విధించారు. అయితే ఇఫ్తార్ విందు సందర్భంగా ప్రపంచంలోని ముస్లిం ప్రజలందరికీ ఆయన 'రంజాన్' శుభాకాంక్షలు తెలిపారు. వారి సహాయ సహకారాలు కోరారు. కలిసి పనిచేయడం వల్లే భవిష్యత్తులో ప్రజలకు భద్రత



కల్పించగలమని ట్రంప్ పేర్కొన్నారు. విందులో ట్రంప్ హెడ్ టేబుల్ వద్ద కూర్చున్నారు. అక్కడ సౌదీ అరేబియా రాయబారి యువరాజు ఖలీద్ బెన్ సల్మాన్, జోర్డాన్ రాయబారి దినా కవార్, ఇండోనేషియన్ రాయబారి ఉన్నారు.

విందుకు యూఏఈ, ఈజిప్ట్, ట్యునీషియా, బహ్రెయిన్, మొరాకో, అల్జీరియా, కువైట్, గాంబియా, ఇథియోపియా, ఇరాక్, బోస్నియా దేశాల రాయబారులు హాజరయ్యారు. అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్, పలువురు క్యాబినెట్ సభ్యులు కూడా విందుకు వెళ్లారు. 1990ల్లో బిల్ క్లింటన్ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి వైట్‌హౌస్‌లో ఇఫ్తార్ విందు ఇచ్చే సంప్రదాయం ప్రారంభమైంది.

ముస్లిం దేశాల కంటే కూడా భారతదేశంలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉంది. బీజేపీ యేతర పార్టీలు ఉండగా, ప్రధాని తప్పకుండా ఇఫ్తార్ విందులో పాల్గొనే వారు. రాష్ట్రపతి కోవింద్ ఇంతవరకు ఇఫ్తార్ గురించి ప్రస్తావించలేదు కాని, ప్రణబ్ ముఖర్జీ ఇఫ్తార్ విందు తప్పకుండా ఇచ్చేవారు. ప్రొటోకాల్ ప్రకారం ఆవిందులో ప్రధాని కూడా పాల్గొనాలి అయితే బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోడీ ఇఫ్తార్ విందు ఇవ్వడం కాని కనీసం రాష్ట్రపతి ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం కాని చేయలేదు. ఆ వర్గాన్ని ఎన్నికల్లో అభ్యర్థులుగా ప్రకటించని, వారి ఓట్లు అడగని, వారిని ఇఫ్తార్ గురించి ఏమని అడగగలం ?

## రక్త దానం ప్రాణ దానం




**ఈ నెల 14న రక్త దాన దినోత్సవం**

రక్తదానం ప్రాణదానం, రోగ నివారణ కోసం ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్త దానం అంటారు. 'అమ్మకం' అనకుండా 'దానం' అని ఎందుకు అన్నారంటే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న నైతిక విలువల ప్రకారం ఒకరి శరీరంలో ఉన్న అవయావాలని (ఉ. కంటి పొర, చర్మం, గుండె మూత్రపిండం, రక్తం) మరొకరి అవసరానికి దాత స్వచ్ఛందంగా ఇవ్వాలే తప్ప వ్యాపార దృష్టితో అమ్మకూడదు. ఈ మూల సూత్రాన్ని అనుసరించి ప్రపంచలో చాలా మంది రక్తాన్ని దానం చేస్తారు. ఒకలీటరు రక్తంలో 100 గ్రాముల కంటే ఎక్కువ రక్తం ఉంటే ఆ వ్యక్తికి రక్తం ఎక్కించవలసిన పని లేదు. ఎవరి రక్తంలో అయినా సరే లీటరు ఒక్కంటికి 60 గ్రాముల కంటే తక్కువ ఉంటే అది రక్తం ఎక్కించవలసిన పరిస్థితి. ఆపరేషన్లలో రక్తం బాగా పోయినప్పుడు, ప్రమాదాల బారినపడినప్పుడు రక్త స్రావం జరుగుతుంది. దీంతో కొత్త రక్తం ఎక్కించి రోగి ప్రాణాలను కాపాడుతారు.

### రకాన్ని నిల్వ చెయ్యటం

దానం చేసిన రక్తాన్ని అప్పటికప్పుడు, అక్కడికక్కడి వాడుకోవటం కష్టం. కనుక రక్తాన్ని ఏదో ఒక విధంగా నిల్వ చెయ్యాలి. రక్తాన్ని యధాతధంగా నిల్వ చెయ్యటం శ్రేయస్కరం కాదు. రక్తంలోని బాగాలని విడగొట్టి ఏ భాగానికా భాగాన్ని విడివిడిగా నిల్వ చేస్తారు. ఉదాహరణకి ఎర్ర కణాలని విడగొట్టి బీరువాలో నిల్వ చేస్తే 42 రోజులపాటు పాడు కాకుండా ఉంటాయి. ఆవే ఎర్ర కణాలని చల్లబరచి, గడ్డకట్టిస్తే 10 సంవత్సరాలు నిల్వ ఉంటాయి. సీరంను చల్లబరచి, గడ్డకట్టిస్తే ఒక సంవత్సరం పాటు నిల్వ ఉంటుంది. గ్లాబ్యులిన్‌లు శరీరాన్ని రోగగ్రస్తం కాకుండా కాపాడతాయి. ఆల్బుమిన్‌ను పొడిరూపంలో వెలికి తీసి నిల్వ చెయ్యవచ్చు. ఇలా రక్తలోని భాగాలని వీడదీసి నిల్వ చెయ్యటంలో కొన్ని లాభాలు ఉన్నాయి. సాధారణంగా రక్తాన్ని ఎక్కించవలసిన అవసరం చాలా అరుదుగా వస్తుంది. ఒకరి రక్తం మరొకరికి ఎక్కించేటప్పుడు అప్రమత్తతతో ఉండకపోతే కామెర్లు, ఎయిడ్స్ వంటి రోగాలు సంక్రమించే అవకాశం ఉంది. ఈ ప్రమాదాల నుండి తప్పించుకొవడానికి ఎవరి రక్తం వారే, బ్యాంకుల్లో దాచుకుని, అవసరం వెంబడి వాడుకుంటారు. ఇది ఒక కొత్త ఆలోచన.. రక్త దానం చేస్తానని ముందుకొచ్చేవారు చాలా తక్కువ. వందమందిలో అయిదుగురు మాత్రమే రక్త దానం చేస్తామని ముందకు వస్తున్నారు. ఇలా సరఫరా ఒక పక్క తగ్గిపోతూ ఉంటే మరొక పక్క నుండి వృద్ధుల జనాభా పెరుగుతోంది. రక్త దానం పుచ్చుకునే వారిలో ఎక్కువ భాగం వయస్సు మళ్ళిన వారే. కనుక రక్తానికి ఎద్దడి రోజులు వస్తున్నాయి. దీనికి తోడు రవాణా ఇబ్బందులు, నిల్వ చెయ్యటంలో ఇబ్బందులు వల్ల కృత్రిమంగా రక్తం తయారు చెయ్యాలనే కోరిక పెరిగింది. దీంతో శాస్త్రవేత్తలు ఆ దిశలో ప్రయోగాలు జరుపుతున్నారు.

– ఖాన్

## నిరాదరణలో ఉద్యావనాలు..

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** వేసవితాపాన్ని తీర్చటంలో పార్కులదే ప్రధాన పాత్ర అనవచ్చు. ప్రస్తుత వేసవిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యానవనాలు అధ్వాన స్థితిలో వెలవెలబోతున్నాయి. ఆహ్లాదంతో ఆనందాన్ని ఆస్వాదిస్తూ పచ్చని చెట్ల కింద కూర్చుని సేదతీరే ప్రకృతి ప్రేమికులకు నిరాశను మిగులుస్తున్నాయి. పార్కులు శిథిలావస్థకు చేరుకొని ఆదుకునే వారి కోసం ఆశగా ఎదురుచూస్తున్నాయి. రాష్ట్రంలోని పురపాలక సంఘాలలో పార్కుల పరిస్థితి దాదాపుగా ఇలానే ఉండటం శోచనీయం. రాష్ట్రంలోని 96 పురపాలక సంఘాలలో 480 ఉద్యానవనాలు ఉండగా వాటిలో 226 పార్కుల పరిస్థితి దయనీయంగా ఉన్నది. కోట్ల రూపాయలతో కొత్త పార్కులను తీర్చిదిద్దేందుకు హడావుడి చేస్తున్న సర్కార్ ప్రస్తుతం ఉన్న వాటిని అందుబాటులోకి తీసుకురావడంలో మాత్రం ప్రత్యేక శ్రద్ధ కనబరచడం లేదు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చదనం పెంపొందించే ప్రక్రియపై ప్రధానంగా దృష్టి సారించి భారీస్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉద్యానవనాల అభివృద్ధిపై అధికార్లు మీనమేషాలు లెక్కిస్తున్నారు. సీఎం తనదైన శైలిలో ఆలోచన చేసి ఉద్యానవనాల అభివృద్ధికి పట్టణ పచ్చదన, సుందరీకరణ సంస్థ ఏర్పాటు చేశారు. పచ్చదనం వృద్ధి చేయాలనే ఆలోచనలో భాగంగా ఈ వ్యవస్థను రూపొందించారని ప్రభుత్వవర్గాలు అప్పట్లోనే వెల్లడించాయి. అధికశాతం పార్కులు శిథిలావస్థకు చేరుకుని పట్టణ వాసులని భయాందోళనకు గురిచేసే విధంగా దర్శనమిస్తున్నాయి. ఎన్ని వ్యవస్థలు, కమిటీలు ఏర్పాటు చేసినా ఉద్యానవనాల అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉండటం వారి పని తీరుకు నిదర్శనంగా కనిపిస్తున్నాయి.



పట్టణాల్లో ప్రజలకు ప్రశాంత వాతావరణాన్ని అందించే ఉద్యానవనాలు నిరాదరణకు గురవుతున్నాయి. చాలా వరకు పిల్లలకు ఆహ్లాదాన్ని కలిగించే ఆట వస్తువులు, నీటి కొలనులు, సేదతీరేందుకు ఉపయోగపడే బెంచీలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కాలుష్యరహిత వాయువుని అందించే చెట్లుకి పోషణ కరువు కాగా పిచ్చి చెట్లు పెరిగి పొదలను తలపిస్తున్నాయి. దీనితో చాలా మంది పార్కులు వైపు వెళ్లేందుకు సాహసించటంలేదు. కొన్ని ప్రాంతాల్లో కాస్త మెరుగ్గా ఉన్న పార్కులలో 200 పైచిలుకు ఉన్నాయి. సదుపాయాలు పర్వాలేదనిపించినా సందర్శకుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉండటం గమనించదగ్గ విషయం.

ఇక నగరపాలక సంస్థలలోని పార్కుల విషయాన్ని కొస్తే వాటి పరిస్థితి కూడా దయనీయంగానే కనిపిస్తుంది. చిత్తూరు, తిరుపతి, కర్నూలు, కడప, అనంతపురం, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, గుంటూరు, ఏలూరు, ఒంగోలు నగరపాలక సంస్థల పరిధిలో మొత్తంగా 247 పై చిలుకు ఉద్యానవనాలు నిర్వహణలో ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో విజయవాడ రాజధాని ప్రాంతంలో ఉండటంతో ఇక్కడ ఒకటి,రెండు పార్కులను కొద్దిపాటిగా తీర్చిదిద్ది ఆకర్షణీయమైన హంగులు అద్దారు. గుంటూరులో సైతం పార్కులు పూర్తిగా నిరాదరణకు గురై నిధులు లేమితో అభివృద్ధికి అమడ దూరంలో ఉండిపోయాయి. రాజధాని రూపుదిద్దుకుంటున్న జిల్లా అయినప్పటికీ ఇక్కడ ఉద్యానవనాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉండిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో పలు పార్కులు నివాస, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణలో ఉండగా మరికొన్ని నగరపాలక సంస్థల నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. ఈ పార్కుల అభివృద్ధి నిమిత్తం రూ.34 కోట్ల పై చిలుకు కేటాయించినప్పటికి అందుబాటులోకి వచ్చిన దాఖలాలు కనిపించడం లేదు. నిధులు సైతం అరకొరగా ఉండటంతో పార్కులు దీనావస్థితిలోనే ఉండిపోయాయి. ఏళ్లతరబడి చరిత్ర కలిగిన ఉద్యానవనాలు కూడా అధ్యాన స్థితిలోనే ఉండి పోయాయి. చిన్నారులకు ఆట స్థలాల మాదిరిగా ఆటవిడుపు అందించే ఉద్యానవనాలు ఆట వస్తువులు లేక వెలవెలబోతున్నాయి. ఇటీవల ఉద్యానవనాలు వృద్ధి చేసేందుకు అంచనాలు రూపొందించినా కార్యరూపం దాల్చిన పరిస్థితి కనిపించటం లేదు. వేసవికాలం సాయంత్రం వేళ సేద తీరేందుకు చిరునామాగా ఉండే పార్కులు అందుబాటులో లేకపోవడంతో పట్టణ వాసులు తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తున్నారు. కొని చోట్ల పార్కులు డంపింగ్ యార్డులుగా మారటం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. స్వచ్ఛమైన గాలి, ఆహ్లాద కరమైన వాతావరణం కరవవుతున్న ఈ రోజుల్లో కొన్ని పార్కుల అభివృద్ధికే నిధులు కేటాయించటం పట్ల ప్రకృతి ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాల్లో ఉన్న పార్కులలో మౌలికవసతులు కల్పించి పూర్వ వైభవం తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. రాజధాని నిర్మాణంలో అందమైన ఉద్యానవనాలు ఏర్పాటు చేస్తున్న తీరుగానే ఇతర పార్కులు తీర్చిదిద్దితే పట్టణ వాసులకు ఆహ్లాదకర వాతావరణం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : rajadhanivartalu1@gmail.com